ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన గాంధీ

ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యేలతో కలిసి అమరవీరులస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ , డిసెంబరు 9: అరెకపూడి గాంధీ అనే నేను ...అంటూ రాష్ట్రం లోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా శాసన సభలో శని వారం గాంధీ మూడో సారి శాసన సభ్యుడిగా తన పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికలు, ఫలితాల అనంతరం నూతనంగా కొలువైన ప్రభుత్వంలో తొలి శాసన సభ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావే శాలలో ప్రొటెం స్పీకర్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో ప్రమాణ స్వీకారం చేయించారు. సహచర శాసన సభ్యులతో కలిసి గాంధీ తెలంగాణ అమర వీరు లకు ఘనంగా నివాళులర్పించారు.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ...

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ రంగారావు, వివేకానందనగర్ వివేకానంద అపార్టుమెంటు వాసులు

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న శిల్పా బృందావన్ వాసులు



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ సీ బ్లాక్ అసోసియేషన్ ప్రతినిధులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **M/s యష్‌రాజ్ కన్‌స్ట్రక్షన్స్**, నమోదిత కార్యాలయ: రోడ్ నం. 7, బంజారాహిల్స్, హైదరాబాద్, పిన్‌కోడ్ 500034, తెలంగాణ రాష్ట్రం వారు దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని సదరు ఆస్తి యొక్క ప్రస్తుత యజమానులమని క్లయిమ్‌చేస్తున్న మరియు సదరు ఆస్తి యొక్క శాంతియుత స్వాధీనతను వారు కలిగివున్నట్లు మాకు హామీ ఇచ్చిన గొర్రెంకల కుటుంబ న్యాయవారసులు 82 సభ్యుల నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. సదరు ఆస్తికి క్లియర్ మరియు మార్కెటబుల్ టైటిల్ ఉన్నట్లు మరియు సదరు ఆస్తిపై ఎట్టి తాకట్టు రుణ భారాలు లేవని మరియు సదరు ఆస్తిని విక్రయించుటకు వారికి పూర్తి హక్కులు ఉన్నట్లు వారు తదుపరిగా హామీ ఇచ్చారు. అందువలన, నా క్లయింట్ **M/s యష్‌రాజ్ కన్‌స్ట్రక్షన్స్** మరియు గొర్రెంకల కుటుంబ న్యాయవారసులు 82 సభ్యులు 02-12-2022న అమ్మక ఒప్పందం కుదుర్చుకున్నారు.

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **M/s యష్‌రాజ్ కన్‌స్ట్రక్షన్స్**, ఆస్తి అనగా హైదరాబాద్ జిల్లా, రోడ్ నం.70, ఇపుడు D.K.నగర్ గా పిలువబడుతోంది, షేక్‌పేట్ గ్రామం మరియు మండలం వద్ద బ్లాక్ D, వార్డ్ నం. 9, T.S.L.R. నం. 11కు సంబంధించి సర్వే నం.93 లోని ఎ.4-12 గుంటలలో నుండి 4439 చ.గజాలు (వాస్తవ విస్తీర్ణం 195x200' = 4333.33 చ.గజాలు) విస్తీర్ణం గల మొత్తం భూమికి సంబంధించి అమ్మక ఒప్పందం 02-12-2022 కుదుర్చుకున్నారు. పై సదరు ఆస్తిపై ఏవిధమైన స్వభావంగల ఏదైనా క్లెయిమ్, వాటా, టైటిల్, ఆసక్తి మొ॥వి ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులకు ఉంటే ఈ తేదీ నుండి 7 రోజులలోగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవలెను. లేనిచో నా క్లయింట్ అమ్మక వ్యవహారం పూర్తిచేయుటకు ముందుకు సాగుతారు మరియు ఆ తరువాత ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు.

ఆస్తి షెడ్యూల్

హైదరాబాద్ జిల్లా, రోడ్ నం.70, ఇపుడు D.K.నగర్ గా పిలువబడుతోంది, షేక్‌పేట్ గ్రామం మరియు మండలం వద్ద బ్లాక్ D, వార్డ్ నం. 9, T.S.L.R. నం. 11కు సంబంధించి సర్వే నం.93 లోని ఎ.4-12 గుంటలలో నుండి 4439 చ.గజాలు (వాస్తవ విస్తీర్ణం 195x200' = 4333.33 చ.గజాలు) విస్తీర్ణం భూమి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** 60' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 40' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 60' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి.

సం/- M/s కోల శ్రీనివాస్, V.S.నాయుడు
అడ్వకేట్స్ & అసోసియేట్స్,
ఆఫీస్: 11-21-34, NTR నగర్, పయోనీర్ గ్రామర్ స్కూల్, ఎదుటి వీధి, LB నగర్, హైదరాబాద్ - 500074, తెలంగాణ రాష్ట్రం. ఫోన్: +91-9441818888, +91-93914364356

చెరువుల సుందరీకరణతో పూర్వ వైభవం

భక్షికుంట సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, డిసెంబర్ 9: చెరువులకు గత వైభవాన్ని తీసుకువచ్చేందుకు సుంద రీకరణ పనులను చేపట్టినట్లు చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ రెడ్డి అన్నారు. శనివారం ఆమె డివిజన్ పరిధిలో ఫెనోమ్ పీపుల్ ఐటీ కంపెనీ, బైరెడ్డి ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన భక్షికుంట సుందరీకరణ పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెరువుల ఆక్రమణలతో పాటు కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మురుగు నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు చేపట్టడంతో పాటు వ్యర్థాలను చెరువుల్లో పారవేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సుందరీకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచిం చారు.కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, బైరెడ్డి ఫౌండే షన్, ఫేనోమ్ పీపుల్స్ ఐటీ కంపెనీ ప్రతినిధులు శర్వానంద్, రాము, చైతన్య, తదిత రులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య నృత్య ప్రదర్శన

నృత్య ప్రదర్శనలతో అలరిస్తున్న కళాకారులు

మాదాపూర్, డిసెంబర్ 9: కళాకారులు నృత్య ప్రదర్శన చేస్తూ ఆహుతులను అల రించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో పద్మశ్రీ, డాక్టర్ శోభ రాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య నృత్యార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. అన్నమయ్య శిష్య బృందం మొదట శ్రీ విష్ణు సహస్రనామ సోత్రమ్, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతమాన స్తోత్రమ్, అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, గురుస్తు తితో శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి నృత్యార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా సాయి సన్నిధి కూచిపూడి డ్యాన్స్‌అకాడమీ గురువు రాధిక తన శిష్య బృందంతో నృత్య కైంకర్యంతో అలరించారు. అనంతరం పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతిని సమర్పించి ప్రసాద వితరణ చేశారు.

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే గాంధీని శనివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. -మియాపూర్

మాజీ సీఎం కేసీఆర్ కోలుకోవాలని పూజలు

యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంగా ప్రజా సేవలో పాల్గొనాలని వేడుకుంటూ చందానగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శనివారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ప్రత్యేక పూజలు చేశారు. -కొండాపూర్, డిసెంబర్ 9

మనవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రసంగిస్తున్న మానూ ఆచార్యులు అఫ్రోజ్ ఆలం

కొండాపూర్, డిసెంబర్ 9: మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు అఫ్రోజ్ ఆలం అన్నారు. ప్రపంచ మాన వ హక్కుల దినోత్సవాన్ని పురస్క రించుకుని శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ బ్లూమ్ హై స్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసో సియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి అఫ్రోజ్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్వీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవంలో భాగంగా తల్లులకు వారి పిల్లల చేత పాదపూజ చేసి సన్మానించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులే దేవుళ్లని స్కూల్ చైర్మన్ ఎం. రామలింగం అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పూలు,పండ్లు పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న సంగీత కచేరి, నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, డిసెంబర్ 9 : మాదాపూర్‌లోని శిల్పారా మంలో శనివారం పలువురు కళాకారుల ప్రదర్శనలు సంద ర్శకులను ఆకట్టుకున్నాయి. సాక్సఫోన్ కళాకారుడు శంకర్ తన సంగీత కచేరితో అలరించారు. అనంతరం రాగ సుధ డాన్స్ అకాడమీ నిర్వాహకులు అనురాధ శిష్య బృందంతో కలిసి భరతనాట్య నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రద ర్శనల్లో మూషిక వాహన, పుష్పాంజలి, సరస్వతి, అష్టలక్ష్మి, భోశంభో, తిల్లాన, నటేశ కౌతం, అలరిపు, కాలభైరవాష్టకం, శబ్ధం, దుర్గ, గురువందన అంశాలను అనికా, దీక్షిత, శాన్వి, నవ్య, లలిత, చైత్ర, వైష్ణవి, రమ్యశ్రీ,రుచిత, వర్షలు భరత నాట్య నృత్యరూపకంలో నర్తించిన తీరు ఆకట్టుకుంది.

ఘనంగా సోనియా జన్మదినం

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు డివి జన్‌లలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు జగదీశ్వర్ గౌడ్ సీనియర్ నేత జైపాల్, వెంకట్ సహా డివిజన్‌ల నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుప్పట్లు, మహిళలకు చీరలను , రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం కొండాపూర్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

-మియాపూర్ , డిసెంబరు 9